క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించండి



శ్రీధరఘట్టలో ఇంటింటా ప్రచారం చేస్తున్న యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

బొమ్మనహాళ్: త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి వైఎస్సార్ సీపీని ఆదరించాలని యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని శ్రీధరఘట్ట, గోనేహాళ్ గ్రామాల్లో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామాంజనేయులు, సర్పంచు యోగేశ్వర రెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఈశ్వరరెడ్డి , ఎంసీహెచ్ రాజ్‌కుమార్, లోకేష్, వెంకటాక్షిపతి రెడ్డి, పయ్యావుల సత్యన్న, కందేపల్లి రమేష్, విశ్వనాథ్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, మోహ న్‌రెడ్డి, లింగన్న, రామకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, వన్నూరుస్వామి, కృష్ణ, ఆంజనేయులు, వెంకటేశులు, వెంకట్‌రెడ్డి, సురేష్ స్వామి, హనుమేష్, లక్ష్మీనారాయణ, వీరన్నగౌడ్ పాల్గొన్నారు.

ఆరోగ్యకర సమాజం నిర్మిద్దాం



ఆరోగ్య దినోత్సవంపై అవగాహన ర్యాలీ చేస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్: ఆరోగ్యకర సమాజాన్ని నిర్మిద్దామని శ్రీధరఘట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణి గీతాభార్గవి అన్నారు. ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్య పరిరక్షణకోసం మనం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్దేహాళ్‌లో జూదరుల అరెస్ట్

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్‌కి చెందిన 8 మందిని జూదర్లను ఆదివారం సాయంత్రం అరెస్టు చేసిన్నట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. ఉద్దేహాళ్ గ్రామ శివారులో జూదం ఆడుతుండగా దాడులు చేసి, కెంచప్ప, పేద్దన్న, రవిలతో పాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసున్నట్లు తెలిపారు. వారి నుంచి రూ.10,630 నగదుతో పాటు 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

23న సంగమేశ్వరుడి రథోత్సవం



మరమ్మతులకు నోచుకోని సంగమేశ్వరుడి రథం

కూడేరు: మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన జోడు లింగాల సంగమేశ్వరస్వామి బ్రహోత్సవాలు ఈనెల 17 నుంచి ప్రారంభమవుతాయి. 23న రథోత్సవం ఉంటుంది. రథం పాతబడి, శిథిలమవుతోంది. రథోత్సవానికి జిల్లా నలమూలల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. పాతబడిన రథం మరమ్మతులు చేయించకపోతే అనుకోని ప్రమాదం జరిగే అవకాశం ఉందని భక్తులు అంటున్నారు. దేవదాయశాఖ అధికారులు రథాన్ని మరమ్మతులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వాస్పత్రి వద్ద తొగటవీరక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఆదివారం ప్రారంభించారు. వైద్యాధికారి గంగాధర్ చేతుల మీదుగా ప్రారంభించారు. తొగటవీర క్షత్రియ సంఘం నాయకులు పెద్దకోట్ల రవి, పెద్దకోట్ల శ్రీనివాసులు, శిరుమాళ్ల కృష్ణమోహన్, గట్టు ఎర్రిస్వామి, వేల్పుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వాభాద్ర హోమం



పూర్వాభాద్ర హోమం నిర్వహిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో స్వామి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆదివారం పూర్వాభాద్ర హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ యాగశాలలో ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తిని కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మన్యుసూక్త హోమాన్ని నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

వైఎస్సార్‌సీపీతోనే కళ్యాణదుర్గం అభివృద్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య



హాజరైన బూత్ కమిటీ సభ్యులు

- 'మేము సిద్ధం..మా బూత్ సిద్ధం'లో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం అభివృద్ధి వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, నాయకులు ఉమా మహేశ్వర నాయుడు, తిప్పేస్వామి అన్నారు.ఆదివారం స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర కల్యాణ మంటపంలో మేము సిద్ధం...మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు మల్లు ప్రసాద్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, సీనియర్ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడు మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత రూ.4 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి 96 శాతం మంది ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. 114 చెరువులకు నీరిస్తామని చెప్పుకుంటున్న టీడీపీ అభ్యర్థి సురేంద్రబాబు ఎప్పటికీ నీరివ్వలేడని తెలిపారు. టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో టెండరు దక్కించుకొని ఆ పనుల ఊసే మరిచి, ఇప్పుడు ఎన్నికల ముందు ప్రజలను మభ్య పెడుతున్నారని విమర్శించారు.

ఎన్నికల్లో బూత్ కమిటీలే కీలకం:
2024 ఎన్నికలు వైఎస్సార్‌సీపీకి ఎంతో ప్రతిష్టాత్మకమని, ఎన్నికల్లో బూత్ కమిటీలే కీలకమని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలారి రంగయ్య అన్నారు. ప్రతి గ్రామంలో బూత్ కమిటీలే ఎన్నికల్లో కీలకంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. బూత్ కన్వీనర్‌తో పాటు సభ్యులు మరింతగా శ్రమించాలన్నారు. ప్రతి బూత్ కమిటీ సభ్యులు ఆయా బూత్‌ల పరిధిలోని ఇళ్లను తిరగాలన్నారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, పార్లమెంట్ అభ్యర్థి శంకరనారాయణ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో పట్టణ, మండల కన్వీనర్లు గోపారం శ్రీనివాసులు, సర్వోత్తమ, మున్సిపల్ చైర్మెన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, జెడ్పీటీసీలు బొమ్మన్న, మంజునాథ్, ఎంపీపీ మారుతమ్మ, జేసీఎస్ కన్వీనర్లు అర్చన, ఆంజనేయులు, కౌన్సిలర్లు లక్ష్మన్న, మహాలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు అఫ్జల్, మారుతి, నాయకులు నారాయణపురం వెంకటేశులు, సుధీర్, దొణస్వామి, తిరుమల వెంకటేశులు, కృష్ణారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, శివలింగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, జైపాల్ రెడ్డి, నరేంద్రరెడ్డి, దొణతిమ్మప్ప, రామచంద్ర, దివ్య, గోళ్ల సూరి, పరంధామరెడ్డి, చందనా శివాజీ, కాంతమ్మ, నింగమ్మ, కిరీటి, రాము, మల్లికార్జున, దొడగట్ట నారాయణ, సత్తి, కొల్లప్ప, హనుమంతప్ప, నగేష్ నాయక్, చంద్రానాయక్, గోపాల్, ఎర్రిస్వామి, మంజులతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పలువురు పాల్గొన్నారు.

ప్రతి బూత్‌లోనూ మెజార్టీ రావాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

కంబదూరు: మండలంలోని 261 బూత్‌లలో ప్రతి బూత్‌లోనూ మెజార్టీ అందించాలని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, నియోజకవర్గ పరిశీలకుడు ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు మాదినేని ఉమా మహేశ్వరనాయుడు, రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి బూత్ కన్వీనర్లను కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ఐ.సు. దీర్ వ్యవసాయ క్షేత్రంలో 'మేం సిద్ధం-మా బూత్ సిద్ధం' కార్యక్రమం నిర్వహించారు. బూత్ కమిటీ, గృహ సారథులకు దిశానిర్దేశం చేశారు. త్వరలో జరిగే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, జగనన్న అమలు చేసి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, సీనియర్ నాయకులు తిమ్మరాయుడు, దొణస్వామి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రామ్మోహన్, వైస్ ఎంపీపీ బీమేష్, నాయకులు బొట్టవానిపల్లి ఆంజి, తలారి సత్తి, సర్పంచ్‌లు హరినాథ్, చంద్రశేఖర్, శివ,అమర్, బాపూజీ, చెన్నయ్య, లక్ష్మీదేవమ్మ, ఎంపీటీసీ, వార్డు మెంబర్లు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



కళ్యాణదుర్గంలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో తలారి రంగయ్య, ఉమామహేశ్వరనాయుడు



కంబదూరులో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని కొత్తూరులో ఆరు కుటుంబాలు, మున్సిపాలటీలోని కురాకుల తోటలో 3 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో ఆదివారం చేరాయి. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, వైఎస్సార్‌సీపీనేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు పార్టీ కండువాలు కప్పి, ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ బాబు, దొడగట్ట సూరి, కిరీటి, నాయకులు పాల్గొన్నారు.

దుర్గంలో టీడీపీకి భారీ షాక్
కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గంలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. ఆదివారం రాత్రి కళ్యాణదుర్గం మండలం పాలవాయి, మల్లాపురం గ్రామాల నుంచి సుమారు 30 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, పార్టీ నేత ఉమా మహేశ్వర నాయుడుల సమక్షంలో వారు పార్టీలో చేరారు. పాలవాయిలో 26 కుటుంబాలు, మల్లాపురంలో మరో నాలుగు కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలోకి చేరినట్లు వారు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎం చేసుకుందామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు దొణస్వామి, గోళ్ల సూరి, సచివాలయ కన్వీనర్ పాతన్న, నాయకులు నాగభూషణ, మల్లికార్జున, శివప్ప, సత్యనారాయణ, కృష్ణానాయక్, వన్నూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక
కంబదూరు: మండలంలోని కదిరిదేవరపపల్లికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదివారం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ తలారి రంగయ్య ఆధ్వర్యంలో నాగభూషణ, నరసింహ, నరేష్, దివాకర్ అనే టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



కళ్యాణదుర్గంలో పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, పార్టీ నేత ఉమా

భక్తిశ్రద్ధలతో షబ్-ఏ-ఖద్ర్ వేడుకలు



సామూహిక ప్రార్థనల్లో ముస్లింలు

రాయదుర్గంటౌన్: పట్టణంలో ముస్లింలు శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు షబ్ ఏ ఖద్ర్ వేడుకలను (ఖురాన్ అవతరించిన రాత్రి) భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని జామియా మసీదు, మక్కా మసీదు, కుబా మసీదు, టిప్పు సుల్తాన్ జామియా మసీదు, బిలాల్, ఫిర్దోస్, ఉస్మాన్, దర్గా మసీదు, సయ్యదన ఉమ్ర, ఆదం, మసీదులతోపాటు అన్ని మసీదుల్లో పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక తరావీ నమాజ్ చేశారు. రంజాన్ మాసం చివరి పది రోజుల్లో వచ్చే ఐదు రాత్రులను ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకుంటారు. ఈ రోజుల్లో దివ్య ఖురాన్ అల్లా అవతరింప చేసినట్లు మౌల్వీలు తెలిపారు. షబ్ ఏ ఖద్ర్ వేడుకలను జరుపుకుంటారు. రాత్రంతా జాగరణ చేస్తూ ఖురాన్ పఠనంతోపాటు తహజూద్, సలాతుల్‌జవ్వి నమాజ్ పఠించారు. వేయి రాత్రుల కంటే శుభమైన రాత్రిగా భక్తిశ్రద్ధలతో ముస్లింలు షబ్బేఖద్ర్‌ను జరుపుకున్నారు. ఇమామ్‌లు, హాఫిజ్‌సాబ్‌లు షబ్ ఏ ఖద్ర్ ప్రాముఖ్యతను వివరించారు.

హింగులాజ్ మాత ఆవిర్భావ దినోత్సవం

పామిడి: పట్టణంలోని చిన్న విఠోబ దేవాలయంలో రంగసుభే ఫిర్కా ఆధ్వర్యంలో హింగులాజ్ మాత ఆవిర్భావ దినోత్సవ ఆరాధన (జయంతి) ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయలంలోని అమ్మవారి విగ్రహాన్ని శోభాయానంగా అలంకరించారు. వేదపండితులు సూర్యనారాయణ, తేజ మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలకు ఒడిబియ్యం, పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ క్రిష్టయ్య, ఆలయ సమాజ్ అధ్యక్షుడు టీటీ నాగభూషణ్‌రావు, యూ మంజునాథ్‌రావు, జే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'కోటంక'లో ప్రత్యేక పూజలు



అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

గార్లదిన్నె: మండలంలోని కోటంక కొండల్లో వెలసిన గుంటి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ప్రధాన అర్చకుడు రామాచార్యులు మూలవిరాట్‌కు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వరస్వామి భక్తులకు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

దశభుజ మహా గణపతికి విశేష పూజలు



పూజలందుకున్న దశభుజ మహా గణపతి

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ఆత్మకూరు వీధిలో వెలసిన దశభుజ మహాగణపతికి ఆదివారం విశేష పూజలు జరిగాయి. ప్రతి ఆదివారం స్వామికి అభిషేకం, పూజలు నిర్వహిస్తారు. స్వామి దర్శనం కోసం స్థానిక భక్తులే కాక కర్ణాటక నుంచి కూడా అధిక సంఖ్యలో హాజరై, మొక్కులు తీర్చుకుంటారు.

చట్ట వ్యతిరేక పనులు చేస్తే కేసుల నమోదు

గుమ్మఘట్ట: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మండలంలోని 75 వీరాపురం , పూలకుంట గ్రామాల్లో ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే సహించే ప్రసక్తే లేదన్నారు.

మద్యం స్వాధీనం



పట్టుబడిన మద్యం చూపుతున్న ఎస్‌ఐ రాంభూపాల్

శెట్టూరు: మండలంలోని అయ్యగార్లపల్లి చెక్‌పోస్ట్ వద్ద ఇద్దరు వ్యక్తులు అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ రాంభూపాల్ తెలిపారు. ఆదివారం తిప్పనపల్లికి చెందిన చిట్టెమ్మ, శెట్టూరు చెక్ పోస్టు వద్ద మరో వ్యక్తి తరలిస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. వారి నుంచి 220 టెట్రా ప్యాకెట్లు, 12 బీరు బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇద్దరిపైనా కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

రామాలయంలో ఉగాది ఉత్సవాలు

అనంతపురం కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానాలు, హిందూ ధర్మప్రచార పరిషత్తు సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా టీటీడీ అధికారి మోహనయ్య, పండిట్ వేణు, ప్రోగ్రాం అసిస్టెంట్ బాబు, సుధామణి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. క్రోధినామ ఉగాది పర్వదినం సందర్భంగా రెవెన్యూ కాలనీలోని రామాలయంలో మంగళవారం సాయంత్రం పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి వితరణ జరుగుతాయి. ఈనెల 10 నుండి 16వ తేదీ వరకూ ఏడు రోజుల పాటూ శ్రీమద్రామాయణం ప్రచన సప్తాహం ప్రతిరోజు సాయంత్రం 5:30 నుంచి 7 గంటల వరకూ జరుగుతున్నారు. స్వామి ఆత్మవిదానంద సరస్వతీ, ఆచార్య ప్రఫుల్లా, ప్రముఖ సంస్కృత పండితులు కాశీవిశ్వేశ్వరశర్మ ప్రవచనం చేస్తారని తెలిపారు.

కొటేషన్ల ఆహ్వానం

గుంతకల్లుటౌన్: పట్టణ నడిబొడ్డున వెలసిన పురాతనమైన కోదండరామస్వామి ఆలయంలో ఈ నెల 17 నుంచి 24వ తేదీ వరకూ శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఈఓ మఠం మల్లికార్జున ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో భాగంగా సరుకులు, పూలదండలు, పూలతోమాలల సరఫరా, లైటింగ్ డెకరేషన్, షామియానాలు, సప్లయర్స్ సామాన్ల ఏర్పాటుకు కాంట్రాక్టర్ల నుంచి కొటేషన్లను ఆహ్వానిస్తున్నామనానరు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 10 లోగా దేవస్థాన కార్యాలయంలో కొటేషన్లను అందజేయాలని ఆయన కోరారు.

ముస్లింల సంక్షేమానికి జగన్ పెద్దపీట



జామియా మసీదు వద్ద దీక్ష విరమింపజేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గంటౌన్: ముస్లిం మైనార్టీల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని 5,15,17,24,26,27,29 వార్డు పరిధిలోని 16 మసీదుల్లో ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. సాయంత్రం పట్టణంలోని జామియా చౌక్ మసీదు వద్ద జరిగిన ఇఫ్తార్ విందుకు కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులతో కలిసి ఆయన హాజరయ్యారు. తొలుత దీక్షాపరులకు ఖర్జూరం అందజేసి, దీక్ష విరమింపజేశారు. అనంతరం ముస్లింలకు ఇఫ్తార్ భోజనం వడ్డించారు. 27వ వార్డులోని సయ్యదన ఉమర్ మసీదులో హాజరై దీక్షాపరులకు ఇఫ్తార్ భోజనం వడ్డించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు పొరాళ్ల శివకుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు వలిబాష, శ్రీనివాసయాదవ్, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, కౌన్సిలర్లు ఫక్రుద్దీన్, షబ్బీర్, పొరాళ్ల గోవిందరాజులు, డిష్ గోవిందు, బండి అజయ్, శ్రీనివాసరెడ్డి, వన్నూరు స్వామి, వార్డు ఇన్‌చార్జ్‌లు గోల్డ్ ఇస్మాయిల్, గంగాధర్, గోనబావి నిజాముద్దీన్, గౌని శ్రీరామిరెడ్డి, రామాంజనేయులు, వైజాగ్ రవి, మల్లికారుజన, వంశీ, ఇక్బాల్, రహంతుల్లా, దాదు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయండి



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు మాలగుండ్ల మల్లికార్జున

బెళుగుప్ప: వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ సోదరుడు మల్లికార్జున పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులతో పార్టీ ప్రచార కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. అనంతరం బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మల్లికార్జున మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శపాలన చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరో మారు సీఎంను చేసుకోవడానికి మనందరం కలసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణలను అత్యధిక మెజార్టీలతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, పార్టీ మండల ఉపాధ్యక్షులు కరుణాకర్, ఎంపీటీసీలు ఈశ్వర్, శకుంతలాబాయి, మాజీ సర్పంచ్ రామేశ్వరరెడ్డి, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు పురుషోత్తంరాజు, గ్రామ కన్వీనర్లు తిప్పేస్వామినాయక్, గురుమూర్తిరెడ్డి, శీనానాయక్, నాయకులు పాతన్న, బండయ్య, వెంకటేశులు, రాజగోపాల్, నారాయణ, గాంగ్యానాయక్, కేశ్యానాయక్, సుంకానాయక్, గోవిందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారిణి డాక్టర్ రాణీసుస్మిత



మాట్లాడుతున్న ఆర్‌ఓ కరుణకుమారి

- రిటర్నింగ్ అధికారిణి డాక్టర్ రాణీ సుస్మిత

కళ్యాణదుర్గం: ఉద్యోగులు ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి విధులను సక్రమంగా నిర్వర్తించాలని కళ్యాణదుర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి డాక్టర్ రాణీసుస్మిత సూచించారు. ఆదివారం స్థానిక డిగ్రీ కళాశాలలో పీఓ, ఏపీఓలకు ఎన్నికల విధులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ, స్థానిక డీఎస్పీ బి.శ్రీనివాసులతో కలిసి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్నికల దృష్ట్యా మాస్టర్ ట్రైనర్లు తెలియజేసే వివరాలను తెలుసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏదీ చేయకూడదన్నారు. ఏ చిన్న పొరపాట్లు జరిగినా అది మనందరిపైనా పడుతుందని గుర్తుచేశారు. సమస్యాత్మక గ్రామాలకు ప్రత్యేక బందోబస్తుతో పాటు ప్రత్యేక నిఘా ఉంచామని డీఎస్పీ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయడానికి అందరం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్నికల డీటీలు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ నిర్వహణపై అవగాహన అవసరం
రాయదుర్గం: ఎన్నికల విభాగంలో పోలింగ్ ప్రక్రియ అత్యంత కీలకమని, ఈ విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు పోలింగ్ నిర్వహణపై అవగాహన అవసరమని రాయదుర్గం రిటర్నింగ్ (ఆర్‌ఓ) అధికారి కరుణకుమారి తెలిపారు. ఆదివారం పట్టణంలోని కణేకల్లు రోడ్డులోని హైస్కూల్ లో ఎన్నికల ప్రొసీడింగ్ , అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను విధిగా పాటించాలన్నారు. మాక్ పోలింగ్ మొదలుకొని పోలింగ్ ముగిసే వరకూ ఎన్నికల నియమావళిని అనుసరించాలన్నారు. అవసరమైతే ఈవీఎంల మార్పు ఈవీఎంల పనితీరుపై పీవో, ఏపీవో, ఓపీవోలే తెలుసుకోవాలని సూచించారు. సమావేశంలో ఏఆర్వో తహసీల్దార్ చిట్టిబాబు, మాస్టర్ ట్రైనింగ్ అధికారులు పాల్గొన్నారు.

పార్వతీనగర్‌లో చోరీ

రాయదుర్గం: పట్టణంలోని పార్వతీనగర్‌లో సాదిక్ అనే వ్యక్తి ఇంట్లో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. బాధితుడు మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా మసీదుల్లో (జాగరణ) షబ్బే ఏ ఖద్ర్ వేడుకలను నిర్వహించారన్నాడు. ఇంటికి తాళం వేసి, కుటుంబ సమేతంగా ప్రార్థనలకు వెళ్లామన్నాడు. ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని గమనించిన దుండుగలు ఇంటి తాళం ధ్వంసం చేసి, ఇంట్లోకి చొరబడ్డారన్నారు. బీరువాలోని పగలగొట్టి రూ.35 వేల నగదు, మూడు ఉంగరాలను ఎత్తుకెళ్లారని చెప్పాడు. విషయాన్ని పోలీసులకు తెలియజేశామన్నాడు. ఘటనా స్థలాన్ని సీఐ శ్రీనివాసులు ఆదివారం పరిశీలించారు.

చెక్‌పోస్టు వద్ద సూచిక ఏర్పాటు చేయండి



అనంత వెంకట రెడ్డి కాలనీ వద్ద ఏర్పాటు చేసిన ఎస్‌ఎస్‌టీ చెక్ పోస్టు

కూడేరు: మండల కేంద్రంలోని అనంత వెంకట రెడ్డి కాలనీ వద్ద ఎన్నికల నేపథ్యంలో అనంతపురం-బళ్లారి ప్రధాన రహదారి పక్కన ఎస్‌ఎస్‌టీ చెక్ పోస్టు ఏర్పాటు చేశారు. ఆప్రాంతంలో చెక్ పోస్టు ఉన్నట్టు సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. రహదారిపై వాహనాలు వేగంగా వెళ్తుంటాయి. పోలీసులు తనిఖీ చేసేందుకు ఉన్నపళంగా వాహనాలు ఆపుతుండడంతో అదుపుతప్పి ప్రమాదంలు జరిగే అవకాశం ఉంది. ఈనెల 5న ఓ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో కలగ్గళ్ల జగన్నాథ్ రెడ్డి అనే వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. అతని భార్య వాసవి తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సాయిబాబా ఆలయం వద్ద, అనంత వెంకటరెడ్డి కాలనీ పై భాగాన మలుపు వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకులు, చెక్‌పోస్టు ఉన్నట్టు సూచికలు ఏర్పాటు చేయాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.